రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 244 మంగళవారం16-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


- ఏకగ్రీవ తీర్మానం తో జాక్ చైర్మెన్ ఎంపిక
- విద్యార్థులే భవిష్యత్తు పోరాట సారదులు- మేదో మదనంలో పిలుపు
- ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఆదివాసి 9 తెగల రాష్ట్రస్థాయి మేధోమదనం
- మా వైపు ధర్మం న్యాయం మాజీ ఎంపీ సోయం బాబురావు
- లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించే మడమ తిప్పని పోరాటం- జాక్ చైర్మన్ సంచు రామకృష్ణ
- అడ్వైజరీ కమిటీ గా రిటైర్డ్ ఉద్యోగస్తుకే ప్రియరిటీ, ఉద్యమ కార్యచరణ, వీరే భవిష్యత్ ఉద్యమ కార్యచరణ పదనిర్దేశకులు...

## ఆదివాసి 9తెగల "ఉద్యమ రధసారధిగా

# చుంచు రామకృష్ణ"(జాక్ చైర్మెన్) ఎంపిక...



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ 14:** "హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగిన రాష్ట్ర ఆదివాసి 9 తెగల మేధో మధనంలో ఎట్టకేలకు, కోయం పున్నెం ధర్మ ప్రచారక్, ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణనే ఎన్నుకున్నారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి పూర్తి స్థాయిలో తొలి గించాలని,సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం చేస్తున్న ఆదివాసీలకు లంబాడాలతో యుద్ధ వతరణం ఏర్పడిన వార్త అందరికీ విధితమే, లంబాడాలకు ఎస్టీ జాబితాలో కొనసాగించడానికి చట్టబద్ధత లేదని, ఆధారాలతో సహా ప్రజల్లోకి అంశాన్ని తీసుకొని పోవడానికి గాను, ఆదివాసి 9 తెగల మేదో మధనం జరగగా,అన్ని కోణాల్లో సమాలోచన చేసి ఉద్యమ రధసారధిగా చుంచు రామకృష్ణనే ఎంపిక చేసారు"

- ప్రైవేటు కాలేజీలతో తెలంగాణ ప్రభుత్వ చర్చలు ఫలప్రదం
- దీపావళిలోపు రూ.1200 కోట్ల బకాయిలు విడుదలకు హామీ ఇచ్చిన ప్రభుత్వం
- కళాశాలల బంద్ విరమించుకున్నట్లు ప్రకటించిన యాజమాన్యాలు
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రేషనలైజ్ చేయడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామన్న డిప్యూటీ సీఎం మల్లు

# ఫీజుల చర్చలు సఫలం



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ప్ర భుత్వం చర్చలు సఫలమయ్యాయి. దీపావళిలోగా రూ.1200 కోట్ల బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందులో ప్రస్తుతం రూ.600 కోట్ల బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీపావళికి మరో రూ.600 కోట్లు విడుదల చేస్తామని తెలిపింది. దీంతో మంగళవారం ప్రైవేట్ కాలేజీలు యథావిధిగా కొనసాగనున్నాయి. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో ప్రభుత్వ తీరును నిరసి స్తూ వృత్తి విద్య సహా డిగ్రీ, కాలేజీలు సోమవారం(సెప్టెంబర్ 15) నుంచి నిరవధిక బం ద్‌కు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెంలగాణ హయ్యర్ ఎడ్యుకేషన్(ఫతి) పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు

మిగతా 2లో

# షాపుల ముందు కొత్త బోర్డులు పెట్టాల్సిందే..




- జీఎస్టీ తగ్గింపుపై కేంద్రం కీలక ఆదేశాలు
- 350కి పైగా వస్తువులపై భారీగా తగ్గిన జీఎస్టీ

వినియోగదారులకు భారీ ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 350కి పైగా వస్తువులపై జీఎస్టీని గణనీయంగా తగ్గించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ తగ్గింపు ప్రయోజనాలు ప్రజలకు పూర్తిగా చేరేలా చూడటానికి, ఇకపై ప్రతి దుకాణంలోనూ కొత్త పన్ను రేట్ల వివరాలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆమె స్పష్టం చేశారు.నిన్న చెన్నైలో జరిగిన 'వికసిత్ భారత్ దిశగా పన్నుల సంస్కరణలు' అనే సదస్సులో నిర్మలా సీతారామన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా తగ్గిన జీఎస్టీ రేట్లు ఈ నెల 22వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని, దీనివల్ల అనేక వస్తువుల ధరలు దిగివస్తాయని అన్నారు.గతంలో

మిగతా 2లో

# నాకు డబ్బుకు కొదవలేదు... నా బుర్రలో రూ.200 కోట్ల విలువైన ఆలోచనలున్నాయి: గడ్కరీ

- తనపై వస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- ఎవరినీ మోసం చేయాల్సిన అవసరం లేదని వివరణ
- పెట్రోల్ లాబీ తనను లక్ష్యం చేసుకుందని ఆరోపణ





# వక్ఫ్‌పై పాక్షిక స్టే

న్యూఢిల్లీ : అత్యంత కీలకమైన వక్ఫ్ సవరణల చ ట్టం 2025పై సుప్రీంకోర్టు సో మవారం తమ ఆ దేశాలతో కూడిన రూలింగ్ వెలువరించింది. చ ట్టంలోని కొన్ని ప్రధాన నిబంధనలపై స్టే విధించింది. అయితే మొత్తం చట్టాన్ని నిలిపివేయాలనే వాదనను తోసిపుచ్చింది. ప్రత్యేకించి వక్ఫ్ ఆస్తుల విషయంలో రూలింగ్ ప్రధానమైంది. దీని మేరకు ఆస్తులకు సంబంధించి నియుక్త అధికారి ఆస్తులపై నివేదిక ఇచ్చేంత వరకూ ఆయా ఆ స్తులు వక్ఫ్ ఆస్తులుగా చలామణిలోకి రావని తే ల్చిచెప్పారు.వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధత విష యంలో చాలా సానుకూలతలు ఉన్నాయని, మొత్తం చట్టం నిలిపివేత కుదరని పని అని స్ప ష్టం చేశారు. అ త్యంత వివాదాస్పద అంశానికి సంబంధించి ప్రధాన న్యాయమూర్తి

మిగతా 2లో

# కేరళలో ప్రాణాంతక అమీబా.. మెదడు కణాలు తినేసే రకం.. 18మంది మృతి



తిరువనంతపురం : కేరళలో మనిషి మెదడు కణాలను తినేసే ప్రాణాంతక సూక్ష్మజీవి అమీబా విరుచుకుపడింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఈ అమీబా బాధిత కేసులు 67 వరకూ అధికారికంగా వెలుగులోకి వచ్చాయి, ఈ ఏడాది ఇప్పటికే 18 మంది వరకూ ఈ సూక్ష్మజీవుల కాటుతో మృతి చెందారు. సవరించిన లెక్కలను ఇప్పుడు సోమవారం అధికారికంగా మీడియాకు వెలువరించారు. సంబంధిత కేసులు పెరిగిపోతూ ఉండటంతో పరిస్థితిపై రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జి స్పందించారు.అత్యవసర రీతిలో మంచినీటి భద్రత, ఇతరత్రా వైద్యపరమైన చర్యకు ఆదేశించారు. సాధారణంగా ఈ అమీబియా మనిషిని నీటి ద్వారా కబళిస్తుంది. కలుషిత నీరు తాగినా, దీనితో స్నానాలు చేసినా ఇది మనిషి మెదడులోకి చేరుకొంటోంది. కణాలను దెబ్బతీస్తుందని వెల్లడైంది. కొన్నికేసులలో ఇది ముదిరి ప్రాణాంతకం అవుతోంది. శాస్త్రీయంగా ఈ



# ముగిసిన హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025

హెల్త్ ఆర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌డబ్ల్యుఈ సెర్చ్ అండ్ హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ -2025 సోమవారం ముగిసింది. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ సమ్మిట్‌లో 13 దేశాల నుండి 2,800 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. 62 మంది ప్రముఖులు, 42 అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆరోగ్యరంగంలో వాస్తవ ప్రపంచ సాక్ష్యాలు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ హెల్త్, ఇన్నోవేషన్ పై చర్చలు జరిపారు. ఈ సమ్మిట్‌ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మిగతా 2లో

# ముగిసిన హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025

ఆరోగ్యరంగం, లైఫ్ సైన్సెస్ విప్లవాత్మక మార్పులకు లోనవుతున్న ఈ సమయంలో ఇలాంటి వేదిక అత్యంత సమయోచితమైందన్నారు. గ్లోబల్ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన హెల్త్ ఆర్క్ బృందం అభినందనీయమని పేర్కొన్నారు.

మాజీ భారత శాశ్వత ప్రతినిధి, ప్రస్తుత కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ డీన్ రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్ ఔషధరంగం, లైఫ్‌సైన్సెస్ రంగాల అగ్రనేతలతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రసంగించారు. ఆయన ప్రస్తుత జియోపాలిటికల్ క్లిష్ట పరిస్థితులు, వాటి వ్యాపార ప్రభావం పై ప్రసంగిస్తూ మారుతున్న ప్రపంచ సమీకరణలు రంగంపై చూపుతున్న అవకాశాలు, సవాళ్లను విశ్లేషించారు. స్విట్జర్లాండ్ మాజీ అసెంబ్లీ సభ్యులు ఆదిత్య ఎల్లిపెద్ది గ్లోబల్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్‌లో భారత జీసీసీల పాత్ర పై ప్రసంగించారు. భారత గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల వ్యూహాత్మక ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. సమ్మిట్‌లో ముఖ్యమైన జీసీసీల్లో లైఫ్‌సైన్సెస్, హెల్త్‌కేర్ రంగాల చర్చల్లో అగ్రనేతలు పాల్గొన్నారు. ఈ ప్యానెల్‌లో మోహిన్ హింగ్రా, నిలయ్ శాస్త్రి, మహేష్ నటరాజన్ తదితరులు ఉన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వల్ల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు ఎలా మారుతున్నాయో వివరించారు.ఇవి కేవలం ఆపరేషనల్ సామర్థ్యాలకే కాకుండా ఆర్‌అండ్‌డి క్లినికల్ ట్రయల్స్, పేషెంట్ అవుట్‌కమ్స్‌లో ఇన్నోవేషన్‌ను ముందుకు తీసుకెళుతున్నాయని, హెడ్ కౌంట్ ఆధారిత మోడల్స్ నుండి నాలెడ్జ్-డ్రివన్, ఇంపాక్ట్-డ్రివన్ గ్రోత్ వైపు మార్పు స్పష్టమవుతోందని ప్యానెల్ అభిప్రాయపడ్డారు. హెల్త్ ఆర్క్ సిఈఓ డాక్టర్ పురవ్ గాంధీ, హెల్త్ ఆర్క్ కో ఫౌండర్ సుదీప్ కృష్ణ నాయకత్వంలో జానక్ జోషి, జూలీ క్రోమెన్‌హోక్ సహాధ్యక్షులుగా 25 ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. వీటిలో ఆర్‌డబ్ల్యుఈ వినియోగం, రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్, ఏఐ ఆధారిత క్లినికల్ రీసెర్చ్, డీసెంట్రలైజ్డ్ ట్రయల్స్ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సమ్మిట్‌లో నిపుణులు ఏఐ, ఆర్‌డబ్ల్యుఈ వల్ల క్లినికల్ ట్రయల్స్ వేగవంతమవుతున్నాయని, డేటా నాణ్యత మెరుగుపడుతోందని, పేషెంట్ రిక్రూట్‌మెంట్ సమర్థవంతంగా జరుగుతోందని చెప్పారు. అలాగే డేటా బయాస్, ఇంటరాపరబిలిటీ, రెగ్యులేటరీ కంప్లయెన్స్ వంటి సవాళ్లను అధిగమించాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావించారు. మూడు రోజుల చర్చల అనంతరం భారత్ గ్లోబల్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ హబ్‌గా ఎదుగుతోందని స్పష్టమైంది. టెక్నాలజీ, డేటా, మల్టీడిసిప్లినరీ సహకారం ద్వారానే పేషెంట్-సెంట్రిక్ కేర్ సాధ్యమని ఈ సమ్మిట్ మరోసారి నిరూపించింది.

# ఫీజుల చర్చలు సఫలం

అంశం పై ఆదివారం అర్ధరాత్రి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ప్రైవేట్ యాజమాన్యాలతో చ ర్చించినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు సోమవారం కాలేజీలు మూసివేసి బంద్‌ను పాటించాయి. ఈ అంశంపై సోమవారం సచివాలయంలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎస్ రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. అనంతరం మంత్రులు, కళాశాల యాజమాన్యాలు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తు తె లంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం అని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ప థకం పేద, మధ్యతరగతి విద్యార్థులకు వరంలాంటిదని వ్యాఖ్యానించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఛిన్నాభిన్నం చేసిందని, పదేళ్ల పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను పెండిగ్‌లో పెట్టి భారంగా మార్చిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన అంశాలను తాము క్రమక్రమంగా సరిదిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరిస్తామని ప్రకటించారు.ఈ పథకానికి సంబంధించి కళాశాలల వద్ద రూ.600 కోట్ల విలువైన టోకెన్లు ఉన్నాయని, ఇప్పటికే టోకెన్లు ఇచ్చిన రూ.600 కోట్ల నిధులు ఈ వారంలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. తమ విజ్ఞప్తి మేరకు కళాశాలల బంద్‌ను విరమించుకున్నట్లు యాజమాన్యాలు చెప్పాయని, బంద్ విరమణకు ముందుకొచ్చిన యాజమాన్యాలకు డిప్యూ టీ సిఎం భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై సమస్య తలెత్తకుండా యాజమాన్యాల ప్రతినిధులు కొన్ని సూచనలు చేశారని, దాని లోతుగా అధ్యయనం చేసి రేషనలైజేషన్ కోసం కమిటీని నియమిస్తామని వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో అధికారులు, యాజమాన్యాలతో కలిసి కమిటీని ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.తమ కష్టాలను అర్థం చేసుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్లో రూ.600కోట్లు ప్రభుత్వం విడుదల చేయ డం శుభసూచికం అని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెంలగాణ హయ్యర్ ఎడ్యుకేషన్(ఫతి) చైర్మన్ రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టం హామీ లభించిన నేపథ్యంలో తాము తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. తాము ఎప్పుడూ ప్రభుత్వానికి అన్ని విధాలా సహకారం అందించామని, భవిష్యత్తులో కూడా ప్రభుత్వానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.

# వక్ఫ్‌పై పాక్షిక స్టే

బిఆర్ గవా య్, న్యాయమూర్తి ఆగస్టీన్ జార్జి మసిహ్‌తో కూ డిన ధర్మాసనం సుదీర్ఘరీతిలో 128 పేజీల మ ధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. ఇక ఇప్పు డు చట్ట సవరణల్లో భాగంగా ఉన్న వక్ఫ్ బోర్డుల ఏర్పాటు అర్హత విషయంపై స్పష్టత ఇ చ్చింది. ఐదు సంవత్సరాలుగా ఇస్లామ్ మతాచారాలను పాటించే వారే వక్ఫ్ ఏ ర్పాటుకు అర్హులనే క్లా జ్‌ను నిలిపివేసింది. ఏ విషయంలో అయినా సం స్థల రా జ్యాంగబద్ధతకు ఎక్కువగా అనుకూలత ఉంటే , ఆ ప్రక్రియ విధించడం జరిగిందని, ఈ విధంగా తమ రూలింగ్ సమతూకత , సమానత పాటింపులను గుర్తించాలని తెలిపారు. వక్ఫ్ ఆస్తులకు సంబంధించి జిల్లాల కలెక్టర్ల నిర్ణయాధికారంపై స్టే వెలువరించారు. ఇక కేంద్రీయ వక్ఫ్‌బోర్డులో మొత్తం 20 మంది సభ్యులకుగాను నలుగురికి మించి ముస్లిమేతరులు ఉండకుండా చూడాలని స్పష్టం చేసింది. ఇక రాష్ట్రాల వక్ఫ్‌బోర్డులలో మొత్తం 11 మంది సభ్యులలో ముగ్గురికి మించి ముస్లిమేతరులను తీసుకోరాదని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది ఎప్రిల్‌లో పార్లమెంట్‌లో వక్ఫ్ చట్టం సవరణ బిల్లును ఆమోదించిన కొద్ది గంటల వ్యవధిలోనే సుప్రీంకోర్టులో వరుసగా వందకుపైగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం తాజాగా మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది.వక్ఫ్ ఆస్తులను ఏ విధంగా పరిగణనలోకి తీసుకోవాలనేది ఉత్తర్వుల్లో కోర్టు స్పష్టం చేసింది. నియుక్త అధికారి ఒకవేళ సంబంధిత ఆస్తులు ప్రభుత్వ ఆస్తులని తేల్చివేస్తే దీనికి సంబంధించి సదరు అధికారి రెవెన్యూ రికార్డులలో మార్పులు చేయాల్సి ఉంటుంది. తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. సంబంధిత ట్రిబ్యునల్ లేదా అధికారి సరైన నిర్ధారణ చేయనంత వరకూ వక్ఫ్ బోర్డు వారు ఎట్టి పరిస్థితుల్లోనూ అట్టి భూములను క్రయ విక్రయాలకు పెట్టరాదు, రెవెన్యూ రికార్డుల్లోకి చేర్చరాదు. బోర్డు రికార్డులను తారుమారు చేయరాదు. సవరిత చట్టంలోని సెక్షన్ 83 పరిధిలో పేరొన్న అంశాలు తేలేవరకూ వక్ఫ్ ఆస్తుల నిర్ధారణ సంబంధిత సెక్షన్ 3 సి పరిధిలోకి ఆస్తులు చేరడానికి వీల్లేదు. కోర్టులు , ట్రిబ్యునల్ పూర్తి స్థాయి నిర్ధారణ జరిగే వరకూ హై కోర్టు తుది ఆదేశాలు వెలువడే వరకూ మూడో వ్యక్తుల లేదా బృందాలు ఈ ఆస్తుల్లో జోక్యం చేసుకోవడానికి వీల్లేదు.అయితే సాధ్యమైనంత వరకూ బోర్డు సంబంధించిన కార్యనిర్వాహక అధికారిగా, ప్రత్యేకించి ముస్లిం వర్గానికి చెందిన ఎక్స్ అఫిషియో సెక్రెటరీని నియమించాల్సి ఉంటుంది. ఈ మేరకు చేసిన సవరణను సుప్రీంకోర్టు యధాతథంగా ఉంచింది. ఇక ఆస్తులు ఇతర విషయాలకు సంబంధించి తమ రూలింగ్ మధ్యంతరం తాత్కాలికం అయి ఉంది. ప్రాథమిక స్థాయి నిర్ధారణగా భావించాల్సి ఉంటుంది, ఈ క్రమంలో ఇప్పుడు వెలువరించిన రూలింగ్‌పై పిటిషనర్లు కానీ ప్రభుత్వం కానీ తుది విచారణ దశలో అప్పీలుకు వెళ్లే రాజ్యాంగపరమైన హక్కు ఉంటుంది. అన్నింటికి మించి వక్ఫ్ చట్టంతో అనుసంధానం అయిన విషయం ఏమిటంటే ఆస్తులను అమ్మకాలకు పెట్టరాదు, దానాలకు లేదా వారసత్వ ధారాదత్తానికి లేదా వేరే వారికి సంక్రమింపచేసేందుకు వీల్లేదు. వక్ఫ్ అనేది కేవలం సంబంధిత మతపరమైన లేదా ధార్మిక ఉద్దేశాలకు సంబంధించినదే. అంటే మసీదుల నిర్మాణాలు , మదర్సాలు, ఆసుపత్రులు, ప్రజా సేవా సంస్థల ఏర్పాటు సంబంధితమే అని తేల్చిచెప్పారు. దీనిని ఎవరూ కాదనడానికి వీల్లేదని తెలిపారు.

# వక్ఫ్ సవరణ చట్టం 2025పై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను స్వాగతించిన కెటిఆర్

వక్ఫ్ సవరణ చట్టం 2025పై సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్వాగతించారు. ఈ చట్టంలోని వివాదాస్పద నిబంధనలపై బిఆర్ఎస్ మొదటి నుంచి తన ఆందోళనలను గట్టిగా వినిపించిందని ఆయన పేర్కొన్నారు. ఈ చట్టం ప్రగతిశీలత ముసుగులో దేశంలో విభజన రాజకీయాలకు, మత సామరస్యానికి విఘాతం కలిగించడానికి ప్రయత్నిస్తోందని తాము ఎప్పుడూ చెబుతూనే ఉన్నామని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టంలోని సమస్యలపైన తాము పోరాడామని తెలిపారు. ఒక వ్యక్తి ముస్లిం అని ఎవరు నిర్ణయిస్తారు.. ప్రభుత్వ అధికారి ఏకపక్షంగా వక్ఫ్ ఆస్తుల యాజమాన్యాన్ని ఎలా నిర్ణయిస్తారు.. ఇలాంటి అనేక సమస్యలు ఈ చట్టంలో ఉన్నాయి, ఇవి విభజన రాజకీయాలకు ఆజ్యం పోయగలవు అని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ దేశంలోని మత సామరస్య వాతావరణాన్ని పరిరక్షించడానికి కృషి చేస్తోందని కెటిఆర్ స్పష్టం చేశారు. రాజకీయాల కన్నా దేశ ఐక్యత ముఖ్యమని



తాము విశ్వసిస్తామని తెలిపారు.వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాజ్యసభలో తమ పార్టీ సభ్యులు పూర్తి శక్తితో పోరాడారని, భవిష్యత్తులో కూడా అవసరమైనప్పుడు దేశ సమగ్రత కోసం పోరాడుతూనే ఉంటామని తెలిపారు. బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ మైనార్టీల సంక్షేమంలో గొప్ప పురోగతి సాధించిందని గుర్తు చేశారు. కెసిఆర్ పది సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, ఇది తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని వ్యాఖ్యానించారు. తమ స్వార్థ రాజకీయాల కోసం దేశ మత సామరస్యాన్ని దెబ్బతీయాలని చూసే ఎవరికైనా వ్యతిరేకంగా తాము పోరాడుతామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని, దాని విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తుందని తెలిపారు.కెసిఆర్ పాలనలో మైనార్టీలు పరిపాలనలో కీలక భాగమయ్యారని, షాదీ ముబారక్, రంజాన్ తోఫా వంటి అనేక మైనార్టీ సంక్షేమ పథకాలను తాము రూపొందించి, అమలు చేశామని పేర్కొన్నారు. ఈ పథకాలు తమ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు ఎంతో లబ్ధి చేకూర్చాయని తెలిపారు.

# చట్టవిరుద్ధమైతే సర్ రద్దు చేస్తాం

%న్యూఢిల్లీ : బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్‌ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను సో మవారం హెచ్చరించింది. అయితే రా జ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్టు పేర్కొంది. బీ హార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వే కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్‌జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని, అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తరువాత తీర్పును వెలువరిస్తామని, బీహార్ ఎస్‌ఐఆర్‌పై తమ తీర్పు పా న్‌ఇండియా ఎస్‌ఐఆర్‌కు వర్తిస్తుందని అ త్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.దే శం మొత్తం మీద నిర్వహించే ఇలాంటి కసరత్తును తాము ఆపబోమని కోర్టు స్పష్టం చేసింది. సెప్టెంబర్ 30 న ప్రచురించిన ఓటర్ల తుది జాబితాకు ఈ కేసు విచారణకు ఎటువంటి తేడా ఉండదని వివరించింది. తేడా ఏమిటంటే అందులో ఏవైనా అక్రమా లు జరిగాయని తాము సంతృప్తి చెందితే ఈ ప్రక్రియను పక్కన పెడతామని పేర్కొం ది. బీహార్ ఎస్‌ఐఆర్ ప్రక్రియలో 12వ గు ర్తింపు పత్రంగా ఆధార్‌ను చేర్చాలంటూ సె ప్టెంబర్ 8న ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఉత్తర్వులను సవరించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఎలక్షన్ కమిషన్ తరుపు న విచారణకు హాజరైన సీనియర్ అద్వకేట్ రాకేష్ ద్వివేది ఎస్‌ఐఆర్ ప్రక్రియ తుది స మీక్ష



పూర్తయ్యేవరకు విచారణను వా యిదా వేయాలని కోర్టును అభ్యర్థించారు. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) అనే ఎన్‌జివో తరపున హాజరైన సీనియర్ అడ్వకేట్ గోపాల్ శంకర్‌నారాయణన్ ఇతర రాష్ట్రాల్లోనూ ఎస్‌ఐఆర్ నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ సన్నాహాలు చేస్తోందని,ఈ ప్రక్రియ లోని చట్టపరమైన అంశాన్ని కోర్టు దృష్టికి తెస్తున్నామని, రా జ్యాంగ పథకం యొక్క వక్రీకరణ కనిపిస్తే ఇది కొనసాగకూడదని తాము ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. ఉన్న ఫలంగా అమలు లోకి వచ్చిన ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాల్లో కొనసాగకూడదన్నారు. కాంగ్రెస్ తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాద న వినిపించారు. దేశం మొత్తం మీద ఎస్‌సిఆర్ నిర్వహిస్తామని ఎన్నికల కమిషన్ ప్రకటించినందున వీలైనంత త్వరలో ఈ విచారణ చేపట్టాని అభ్యర్థించారు.

## షాపుల ముందు కొత్త బోర్డులు పెట్టాల్సిందే..

ఉన్న నాలుగు (5%, 12%, 18%, 28%) పన్ను శ్లాబులను ఇప్పుడు రెండు కేటగిరీలకు (5%, 18%) సరళీకరించినట్లు ఆమె వివరించారు. ఈ సంస్కరణ ద్వారా దేశంలోని 140 కోట్ల మంది ప్రజలపై పన్ను భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ తగ్గింపును క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని, దీనిపై ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేశామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## నాకు డబ్బుకు కొదవలేదు... నా బుర్రలో రూ.200 కోట్ల విలువైన ఆలోచనలున్నాయి: గడ్కరీ

తన ఆర్థిక స్థితిగతులపై వస్తున్న విమర్శలకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గట్టిగా బదులిచ్చారు. "నాకు డబ్బుకు కొదవలేదు. నా మెదడులో రూ.200 కోట్ల విలువైన ఆలోచనలు ఉన్నాయి. నేను మోసం చేయకుండానే సంపాదిస్తున్నాను" అని ఆయన స్పష్టం చేశారు.నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ, తనకు నెలకు రూ.200 కోట్ల ఆదాయం వస్తోందని చెప్పారు. "ఎవరినీ మోసం చేయాల్సిన అవసరం నాకు లేదు. నా వ్యాపారాలు నిజాయతీతో నడుస్తున్నాయి" అని స్పష్టం చేశారు. తన కుమారులు వ్యాపారాల్లో ఉన్నప్పటికీ, తాను వారికి కేవలం సలహాదారుడిగా మాత్రమే ఉన్నానని ఆయన తెలిపారు."ఇటీవల నా కుమారుడు ఇరాన్ నుంచి 800 కంటైనర్ల ఆపిల్స్‌ను దిగుమతి చేశాడు. అలాగే 1000 కంటైనర్ల అరటిపళ్లను ఎగుమతి చేశాడు. మా వ్యాపారాలు వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకే. నాకు డబ్బుకు కొదవలేదు" అని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఈ20 ఇంధనం (20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్)పై వస్తున్న విమర్శలపై గడ్కరీ తీవ్రంగా స్పందించారు. ఈ విధానం వల్ల తన కుటుంబానికి లాభం చేకూరుతోందంటూ వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన ఖండించారు."ఇది పెట్రోల్ లాబీల కుట్ర. రాజకీయంగా నన్ను లక్ష్యంగా చేసుకుని పెయిడ్ సోషల్ మీడియా ప్రచారం చేస్తున్నారు. సుప్రీంకోర్టు కూడా ఈ20పై దాఖలైన పిల్‌ను తిరస్కరించింది" అని ఆయన గుర్తు చేశారు.ఈ ఇంధనం సురక్షితమైనదని, ఇది దిగుమతి ప్రత్యామ్నాయంగా, కాలుష్యాన్ని తగ్గించేందుకు, రైతులకు లాభం చేకూర్చే విధంగా రూపొందించామని గడ్కరీ వివరించారు.

పరిశ్రమలు - లాభం కాదు, వ్యవసాయ ప్రోత్సాహమే లక్ష్యం:ప్రస్తుతం తాము షుగర్ ఫ్యాక్టరీ, డిస్టిల్లరీ, పవర్ ప్లాంట్ లాంటి వ్యాపారాలు నిర్వహిస్తున్నట్టు గడ్కరీ తెలిపారు. కానీ ఇవన్నీ వ్యక్తిగత లాభం కోసం కాకుండా రైతులకు మద్దతుగా నిర్వహిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

## కేరళలో ప్రాణాంతక అమీబా.. మెదడు కణాలు తినేసే రకం.. 18మంది మృతి

బ్యాక్టీరియాను అమీబియాక్ మెనిన్‌గోఎన్‌సెఫాలిటిస్ కేసుగా వ్యవహరిస్తారు. తిరువనంతపురంలో ఓ 17 సంవత్సరాల బాబుకు ఈ బ్యాక్టీరియా సోకింది. దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే యాత్రికులు దీని విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సంబంధిత కేసులతో అక్కులం టూరిస్ట్ గ్రామం వద్ద ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను రాష్ట్ర ఆరోగ్య శాఖ వెంటనే సందర్శకులు రాకుండా మూసివేయించింది. ఈ స్విమ్మింగ్ పూల్‌లోనే జలకాలాడిన బాలుడికి ఈ అమీబియా సోకిందని నిర్ధారణ అయింది. దీనితో ఇక్కడి జలాల నమూనాలను పరీక్షలకు పంపించారు. ప్రజలు నిలువ ఉండే లేదాద కలుషిత నీటి కొలనులలోకి దిగరాదని, తలస్నానాలకు దిగరాదని రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జి సూచించారు. అధికార యంత్రాంగం వెంటనే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సాధారణంగా ఈ బ్యాక్టీరియా ముక్కు ద్వారా లేదా తల నుంచి లోపలికి చేరుతోంది. కోజికోడ్ వైద్య కళాశాల ఆసుపత్రిలో ఇప్పటికే ఈ బ్యాక్టీరియాతో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. దీనితో పలు ప్రాంతాలలో ఈ బ్యాక్టీరియాపై ఆందోళన నెలకొంది.

## నేపాల్ మంత్రివర్గ విస్తరణ.. ముగ్గురు కొత్త మంత్రులు ప్రమాణం

నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ సోమవారం నియమితులైన ముగ్గురు మంత్రులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఆ ముగ్గురిని కొత్తగా నియమితులైన తాత్కాలిక ప్రధాని సుశీలా కర్కి(73) తన మంత్రివర్గంలోకి చేర్చుకున్నారు. కర్కి నేపాల్ తొలి మహిళా ప్రధానిగా ఆదివారం బాధ్యతలు చేపట్టారు. తర్వాత ఆమె కుల్మాన్ ఘీసింగ్, రామేశ్వర్ ఖనాల్, ఓం ప్రకాశ్ ఆర్యల్‌ను మంత్రులుగా చేర్చుకున్నారు. ఇదిలావుండగా ముగ్గురు నూతన మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఇక్కడి మహారాజ్‌గంజ్‌లోని శీతల్ నివాస్‌లోని రాష్ట్రపతి కార్యాలయంలో జరిగింది.ప్రమాణస్వీకారం తర్వాత ఆ ముగ్గురు తమ బాధ్యతలు చేపట్టారు. కుల్మాన్ ఘీసింగ్‌కు మూడు మంత్రిత్వ శాఖలు అప్పగించారు. అవి: ఇంధనం, జనవనరులు నీటిపారుదల, భౌతిక మౌలిక సదుపాయాలు రవాణా, పట్టణాభివృద్ధి. రామేశ్వర్ ఖనాల్ ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తారు. ఓం ప్రకాశ్ ఆర్యల్ హోం వ్యవహారాలు, చట్టం, న్యాయం, పార్లమెంటరీ మంత్రిగా, కార్మిక, ఉపాధి, సమాజిక భద్రతా మంత్రిత్వ శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. నేపాల్‌లో అవినీతి, సామాజిక మాధ్యమాల నిషేధానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'జన్ జెడ్' గ్రూప్ చేసిన ఆందోళనలో కనీసం 72 మంది చనిపోయారు.. ప్రధాని కె.పి.శర్మ ఓలి పదవీచ్యుతుడయ్యారు.

## వంతరాపై సుప్రీం కోర్టు క్లీన్‌చిట్



న్యూఢిల్లీ : గుజరాత్ లోని జామ్‌నగర్‌లో జులాజికల్ రిస్కు, రీహేబిలిటేషన్ (వన్యమృగ ప్రమాద నివారణ, పునరావాస ) కేంద్రం వంతరాపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం క్లీన్‌చిట్ ఇచ్చినట్టు సుప్రీం కోర్టు సోమవారం వెల్లడించింది. ఈ కేంద్రానికి ఏనుగుల తరలింపును సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని జస్టిస్ పంకజ్ మిథల్, జస్టిస్ పిబి వరాలేలతో కూడిన ధర్మాసనం విచారించింది. వంతరాపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఇచ్చిన నివేదికను పరిశీలించిన అనంతరం ఈ విషయంపై వివరణాత్మఖ ఉత్తర్వులు జారీ చేస్తామని సుప్రీం కోర్టు తెలిపింది.

వంతరాలో చట్టాలను పాటించట్లేదని, విదేశాలు, వివిధ రాష్ట్రాల నుంచి ఏనుగులను అక్రమంగా తీసుకు వస్తున్నారని ఆరోపిస్తూ దాఖలైన వ్యాజ్యాలపై సుప్రీం కోర్టు సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. దీనిపై సుప్రీం కోర్టు జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్ ఈనెల 12న నివేదిక సమర్పించింది. సీ. ఆర్. జయసుకిన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ అస్పష్టమైనదిగా పేర్కొంటూ అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.

## ఇమిగ్రేషన్ దుష్ఫలితం.. భారతీయుడి హత్యపై ట్రంప్ స్పందన

హ్యుస్టన్: అమెరికాలోని డల్లాస్‌లో మోటెల్ మేనెజర్ అయిన ఓ భారతీయ సంతతి వ్యక్తి దారుణ హత్యను ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. ఇది గర్హనీయం అన్నారు. దేశంలో అక్రమ రీతిలో ఉన్న ఇమిగ్రేషన్ విధానంతోనే ఇటువంటి దురాగతాలు జరుగుతున్నాయని విమర్శించారు. అక్రమ విదేశీయుడు, ఇంతకు ముందు నేరచర్యల రికార్డు ఉన్న క్యూబా వలసదారు చేతిలోనే అత్యంత క్రూరంగా ఈ భారతీయ సంతతి వ్యక్తి హతుడు కావడం బాధాకరం అన్నారు. కర్నాటకు చెందిన 50 సంవత్సరాల చంద్రమౌళి బాబ్ నాగమల్లయ్యను డల్లాస్‌లోని డౌన్‌టౌన్ సూట్స్ మోటెల్‌లోతాను అధికారిగా ఉన్న చోటనే ఈ నెల 10 వ తేదీన ఆయన భార్య, కుమారుడి ముందే అత్యంత కిరాతకంగా చంపివేశారు. నిందితుడిని 37 సంవత్సరాల యోర్డానిస్ కోబోస్ మార్టినెజ్, క్యూబావాసి అని నిర్ధారించారు.ఈ వ్యక్తిపై హత్యానేరం పై విచారణ సాగుతోంది. హతుడి అంత్యక్రియలు రెండు రోజుల క్రితం ఆయన స్నేహితులు, సమీప బంధువుల సమక్షంలో జరిగాయి.

దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం 16 సెప్టెంబర్ 2025

# శుద్ధ జల నీటికి నోచుకోని ఎస్ జి ఎఫ్ క్రీడాకారులు





**ఉపాధ్యాయులకు ఫిల్టర్ వాటర్ విద్యార్థులకు**

**మున్సిపల్ వాటర్**

**మాట మారుస్తున్న ఉపాధ్యాయ బృందం**

తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 15 పెబ్బేర్ పట్టణంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహించిన ఎస్జీఎఫ్ క్రీడాలు చాలా ఘనంగా నిర్వహించారు కానీ. వచ్చిన క్రీడాకారులకు, స్కూల్ విద్యార్థులకు మాత్రం మున్సిపల్ నీటిని ట్యాంకుల పోసి అదే నీటిని తాగాలని హెచ్చరిస్తున్నారు ఏమని అడిగితే నిధులు లేవు, ఫండ్స్ లేవు గేమ్స్ పెట్టేదే ఎక్కువ అంటే నీళ్లు ఇవ్వల ఎక్కడ నుంచి తేవాలి రోజు పోసేది మున్సిపల్ వాటర్ ఏ కదా అని ప్రధానఉపాధ్యాయుడు విష్ణువర్ధన్ రావు సమాధానం ఇచ్చారు. తీరా ట్యాంక్ దగ్గర చూస్తే ఒకటే నల్ల కింద పాకరా పట్టి చాలా అవస్థలు పడుతూ విద్యార్థులు లైన్లో నిలబడి నీటిని తాగారు

# దివ్యాంగులు పి.ఎం దక్ష యోజనలో వివరాలు నమోదు

**వి రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ**

**కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి**

తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 15 పెబ్బేరు మండలంలోనివికలాంగులు పి.ఎం దక్ష యోజనలో వివరాలు నమోదు చేసుకోవాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. సోమవారం వనపర్తి జిల్లలోని పెబ్బేరు మండలంలో వికలాంగుల పునరావాస కేంద్రంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వికలాంగులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని మాట్లాడుతూ మానసిక మరియు శారీరక బాల దివ్యాంగులను పునరావాస కేంద్రాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా దివ్యాంగ్ జన్ రోజ్ గర్ సేతు, దివ్యాంగ్ జన్ కౌశల్ వికాస్ పథకాల గురించి వివరించారు. దివ్యాంగులు అందరికీ కూడా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందిస్తామని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా పెబ్బేర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ




కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. మరియు పెబ్బేర్ లోని మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలను సందర్శించి పాఠశాలలో లీగల్ లిటరసీ క్లబ్ ను ప్రారంభించి క్లబ్ లో ఉన్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు నిర్వర్తించవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమాలలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, కళాశాల ప్రధానోపాధ్యాయులు ఓబుల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత మరియు పారా లీగల్ వాలంటీర్లు సుశీల, శేఖర్ చారి పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణంలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి





తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 15.
వనపర్తి పట్టణం 14 వ వార్డు బ్రహ్మంగారి వీధికి చెందిన కీ "శే" అబ్దుల్ ఖాదర్ ఖాన్, ఆకస్మిక గుండె పోటుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు వనపర్తి పట్టణం 2 వ వార్డు భారతీయ జనతా పార్టీ %దీప్రూ% సీనియర్ నాయకులు కీ "శే" సుధాకర్ ఆచారి,



ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు.
మాజీ మంత్రి గారి వెంట వాకిటి శ్రీధర్, గులాం కాదర్ ఖాన్, నాగన్న యాదవ్, ప్రేమనాథ్ రెడ్డి, నీల స్వామి, జోహెబ్ హుస్సేన్, హేమంత్, గిరి, చిట్యాల రాము మంద రాము,అనుపాటిరాము,ఇమ్రాన్, ప్రేమ్,నరేంద్ర రెడ్డి, అలీమ్, చంద్రశేఖర్,ముని, చిల్కా సత్యం సాగర్, తోట శీను, తోట సాయి తదితరులుపాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణ, నాయకులతో సమీక్ష సమావేశం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్**

**ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 15
పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సూచించారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు పట్టణ, మండల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో పార్టీ కార్యక్రమాలు, గ్రామస్థాయిలో కాంగ్రెస్ బలోపేతం, బూత్ కమిటీల పనితీరు, రాబోయే ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చర్చ జరిగింది..
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



మాట్లాడుతూ..ప్రజల సమస్యలను విని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం ద్వారా మాత్రమే పార్టీ బలపడుతుంది. ప్రతి కార్యకర్తకు నా సంపూర్ణ అండ ఉంది అని అన్నారు..
అలాగే ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి గ్రామ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త చురుకుగా ఉండాలి. తొర్రూరు పట్టణం, మండలంలో పార్టీకి మంచి బలం ఉంది. దానిని మరింత బలపరచడం మనందరి కర్తవ్యం అని పిలుపునిచ్చారు..
ఈ సమావేశంలో తొర్రూరు పట్టణ, మండలానికి చెందిన కాంగ్రెస్ ప్రముఖులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పెన్షన్ పెంచాలంటూ దంతాలపల్లి మండల తహసిల్దార్ కి వినతి పత్రం






తొలి సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 15 2025:దంతాలపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ కి వికలాంగుల హక్కుల పోరాట సమితి దంతాలపల్లి మండల అధ్యక్షుడు దర్శనాల వెంకన్న ఆధ్వర్యంలో వృద్ధులు వితంతువులు నేత బీడీ వికలాంగులు ఒంటరి ఇతర పెన్షన్దారులు వినతిపత్రం సమర్పించినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్ దంతాలపల్లి మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య మాదిగ మాట్లాడుతూ, పెన్షన్ దారులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒంటరి మహిళల గీత నేత బీడి కార్మికులవృద్ధుల పెన్షన్ రూ,2000 నుండి రూ,4000 లకు, వికలాంగులకు రూ ,4000 నుండి రూ, 6000 పెంచుతామని ,ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు కానీ రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడిచిన ,ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు. ఇది ఘోరమైన మోసం ,ప్రస్తుత ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వికలాంగుల, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులకు ఏ మాత్రం సరిపోవడం లేదు ,దీనివల్ల వాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగాయి ,ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజులపాటు పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు, నిస్సహాయ స్థితి, ఇప్పటికే ఎన్నో అవమానాలు, అపహేళనలను ఎదుర్కొంటున్న వికలాంగులు, వృద్ధులు, వితంతులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితి ప్రభుత్వం అర్థం చేసుకొవాని కోరుతున్నాం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పెన్షన్ దారుల పోరాట సమితి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మీకు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది, ఇప్పటివరకు పెన్షన్ పెంచాలని అనుకోకపవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వికలాంగుల పెన్షన్ రూ, 6,000 కు వృద్ధులు ఇబ్బందులు ఒంటరి మహిళల, నేత, గీత ,కార్మికులతో పాటు ఇతర చేనేత పెన్షన్ దారుల పెన్షన్ రూ,4000 పెంచాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మిడతపల్లి వెంకన్న మాదిగ, దంతాలపల్లి గ్రామ వి హెచ్ పి ఎస్ అధ్యక్షులు నెమ్మది రామలింగం, వివిధ గ్రామాల విహెచ్పిఎస్ అధ్యక్షులు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడీ, నేత ,గీత ,ఇతర పెన్షన్ ధరలు పాల్గొన్నారు.

**రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు మొదలైన సెలెక్షన్స్**

**ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు**

**జారే ఆదినారాయణ, చైర్మన్ చీకటి కార్తీక్**



తొలి సమయం కొత్తగూడెం సెప్టెంబర్ 15: నిజామాబాదులో సెప్టెంబర్ 25 నుండి 28 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ బాలబాలికల సెలక్షన్ కు జిల్లా నలుమూలల నుండి 300 మంది క్రీడాకారులు హాజరు కాగా ముఖ్య అతిథులుగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ హాజరై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే స్వాతిముత్యం, కబడ్డీ అసోసియేషన్ ట్రెజరర్ కూరాకుల నరేష్, సెలక్షన్ కమిటీ ఈసం లక్ష్మీ నారాయణ, రాంబాబు, హతి రామ్, సిహెచ్ రాంబాబు పాల్గొన్నారు

**పరిశుభ్రత, వీధి దీపాల, బతుకమ్మ పండుగ, అంటూ వ్యాధులు**

**ప్రబలకుండా మొదలగు విషయాలపై పురపాలక అధికారులకు తగు**

**సూచనలు ఇచ్చిన ఎమ్మెల్యే**

**మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్**



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 15 2025 మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సోమవారం మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో జరగబోయే బతుకమ్మ పండుగ ఏర్పాట్ల గురించి మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా మణులకు బతుకమ్మ ప్రాంగణంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని వేజెండ్ నాన్ వెజ్ కూరగాయల మార్కెట్ కి 90 లక్షల నిధులు మంజూరు చేయించిన ఇప్పటికీ పనులు అసంపూర్తిగా ఉన్నందున మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే మురళి నాయక్ ఫైర్ అయ్యారు వీలైనంత త్వరగా వాటి పనులు పూర్తి చేయాలని అంతే కాకుండా మున్సిపల్ పట్టణ కేంద్రంలో పారిశుద్ధ్యం లోపిస్తుందని అధికారులు ఎవరైనా పారిశుద్ధ్యం పనులపై పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీఈ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసి 9తెగల "ఉద్యమ రథసారథిగా

# చుంచు రామకృష్ణ"(జాక్ చైర్మెన్)

తొలి సమయం డెస్క్ హైదరాబాద్ 14: "హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగిన రాష్ట్ర ఆదివాసి 9 తెగల మేధో మథనంలో ఎట్టకేలకు, కోయం పున్నెం ధర్మ ప్రచారక్, ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణనే ఎన్నుకున్నారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి పూర్తి స్థాయిలో తొలి గించాలని,సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం చేస్తున్న ఆదివాసీలకు లంబాడాలతో యుద్ధ వతరణం ఏర్పడిన వార్త అందరికీ విధితమే, లంబాడాలకు ఎస్టీ జాబితాలో కొనసాగించడానికి చట్టబద్ధత లేదని, ఆధారాలతో సహా ప్రజల్లోకి అంశాన్ని తీసుకొని పోవడానికి గాను, ఆదివాసి 9 తెగల మేదో మధనం జరగగా,అన్ని కోణాల్లో సమాలోచన చేసి ఉద్యమ రధసారథిగా చుంచు రామకృష్ణనే ఎంపిక చేసారు"

- ఏకగ్రీవ తీర్మానం తో జాక్ చైర్మెన్ ఎంపిక
- విద్యార్థులే భవిష్యత్తు పోరాట సారదులు- మేదో మదనంలో పిలుపు
- ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఆదివాసి 9 తెగల రాష్ట్రస్థాయి మేధోమదనం
- మా వైపు ధర్మం న్యాయయు మాజీ ఎంపీ సోయం బాబురావు
- లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించే మడమ తిప్పని పోరాటయు- జాక్ చైర్మన్ సంచు రామకృష్ణ
- అడ్వైజరీ కమిటీ గా రిటైర్డ్ ఉద్యోగస్తుకే ప్రియరిటీ, ఉద్యమ కార్యచరణ, వీరే భవిష్యత్ ఉద్యమ కార్యచరణ పదనిర్దేశకులు...





**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 14:** ఆదివాసి జాక్ అడ్వైజరీ కమిటీని తొమ్మిది తెగలకు సంబంధించిన సభ్యులను కో చైర్మన్లుగా ఎన్నుకోవడం జరిగింది, అడ్వైజరీ కమిటీ తీసుకున్నటువంటి నిర్ణయాలు సలహాలు సూచనలతో పాటు కొత్తగా ఏర్పడినటువంటి జాయింట్ యాక్షన్ కమిటీ యొక్క కోఆర్డినేషన్ కమిటీతో, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించే,ఉద్యమం లో క్రియాశీలకంగా ప్రజానీకాన్ని ఆదివాసి ఉద్యోగస్తుల్ని, ఆదివాసి విద్యార్థులను ఏకం చేసి, లంబాడీలను తొలగించే వరకు పోరాటం కొనసాగే విధానంలో రాజీ పడకుండా మడమతిప్పని పోరాటం కొనసాగుతుందని జాక్ చైర్మన్ చుంచు రామకృష్ణ పేర్కొన్నారు, మేదో మదన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు మాట్లాడుతూ.. మా పోరాటంలో న్యాయం, ధర్మం, మా వైపే ఉన్నాయని,అక్రమంగా ఎస్టీ జాబితాలో చొర బడ్డారని, వాళ్ళ దగ్గర ఎస్టీలు గా సమగ్ర మైన ఆధారాలు లేవన్నారు ఆదివాసి బిడ్డల భవిష్యత్. తరాల కోసం చేసే న్యాయ పోరాటంలో ఆదివాసీ 9 తెగల వెన్నంటి ఉంటాను అన్నారు ఈ ఉద్యమంలో నన్ను ముందు ఉంచడం నాకు గర్వకారణం అన్నారు. జరగబోయే ఉద్యమంలో యావత్ ఆదివాసి జాతి కలిసికట్టుగా, ముందుకు తీసుకెళ్లవలసినటువంటి బాధ్యత విద్యార్థుల పైన ఉద్యోగస్తులప ట్కన పెదవుల పైన ప్రజాసంఘాలపైన ఉన్నదని పిలుపునిచ్చారు, ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆదివాసి స్టూడెంట్స్ పాత్ర క్రియాశీలకంగా ఉండాలని గుర్తు చేశారు. ఆదివాసి జాబ్ చైర్మన్ ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా విద్యార్థులతో మమేకమై దిశా నిర్దేశనం చేయాలని సూచన చేసారు. తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. సెప్టెంబర్ 28 న జరుగబోయే భద్రాచలం బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆదివాసి మేధావులు విద్యాసంఘాలు మహిళలు విద్యార్థులు ఉగ్రూతలూగే, కట్టలు తెంచుకున్న ఉత్సాహంతో పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదిరాల

## నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే.

**విద్యుత్ శాఖ అధికారులను**

**సన్మానించిన వాసవి క్లబ్**

**దేశ అభివృద్ధిలో ఇంజనీర్లది ముఖ్యపాత్ర**




తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 15 దేశ పట్టణ గ్రామాల అభివృద్ధిలో వివిధ శాఖల ఇంజనీర్లది ముఖ్యపాత్ర అని వాసవి క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్ అన్నారు. సోమవారం దేశ అభివృద్ధికి కీలక పాత్ర వహించిన ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ జయంతి సందర్భంగా డివిజన్ కేంద్రంలో డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో డి . ఈ .ఏ డి ఇ లు ఏ.ఈ లను క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు నిత్య అవసరాలలో ముఖ్యమైనది విద్యుత్ కూడా అని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు వారిని సత్కరించడం జరిగిందని అన్నారు. ఏ డి ఈ మిగితా వారు స్పందిస్తూ తమను గుర్తించి సత్కరించడం మాపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆర్ సి బిజ్జాల అనిల్ కుమార్,రీజియన్ కార్యదర్శి చౌడారపు రాము ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు , వైస్ ప్రెసిడెంట్ మహంకాళి వెంకటేశ్వర్లు , కోశాధికారి గోపారపు నిరంజన్, తాటికొండ సదాశివరావు, క్లబ్బు బాధ్యులు పాల్గొన్నారు..డి ఈ బోగెం రవి ,ఏ.డి ఈ. సి హెచ్ ఎస్ చలపతిరావు,అసిస్టెంట్ అడిషనల్ ఇంజనీర్ బైటి చంద్రం, లోక్నాథ్ రెడ్డి , ఏ.ఈ అన్న బత్తుల రమేష్ బాబు, పంజాల సుధాకర్ ,నెల్లుట్ల సింధు, జొన్నల మహేష్,సబ్ ఇంజనీర్, షేక్ జహూర్ పాషా ,దామెర యాదగిరి ,గుగులోతు తరుణ్, సయ్యద్ మహ్మద్, లను పండ్లు, షీల్డ్, శాలువాలతో ఘనంగా సత్కరించారు.క్లబ్ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు చెప్పారు.

## స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాల పంపిణీ..

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 15స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో 4 కోట్లు 96 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలు, మదర్ యూనిట్స్ పంపిణీ మహిళా శక్తికే సమాజ అభివృద్ధికి పునాది అని, గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుందని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు..స్వర్ణ భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం మండల సమాఖ్య భవనంలో నిర్వహించిన ప్రజా ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు 4 కోట్లు 96 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలు మరియు మదర్ యూనిట్స్ పంపిణీ చేశారు..ఈ సందర్భంగాఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు మహిళల ఆర్థిక సుస్థిరతకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని అన్నారు.




మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలు, ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. మహిళలు బలపడితే కుటుంబం బలపడుతుంది, సమాజం అభివృద్ధి చెందుతుంది. పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండేలా నేను కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.. కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. లబ్ధిదారులు రుణాలు, మదర్ యూనిట్స్ అందుకున్న తర్వాత ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమం ద్వారా మహిళా సాధికారతకు మరింత బలమిచ్చే ప్రయత్నం జరిగింది. గ్రామీణ మహిళలు ఆర్థికంగా ముందుకు సాగేందుకు ఇది మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు..

**పెన్షన్లు పెంచకుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి వెంటనే**

**రాజీనామా చేయాలి**

**మండల ఇన్చార్జి ఈదురు సైదులు మాదిగ**




తొలి సమయం పెద్ద వంగర సెప్టెంబర్ 15 పెద్ద వంగర మండలం లో చేయూత పెన్షన్ దారులు హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహసిల్తారు కార్యాలయ ముట్టడి%ఎవూా% ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఎస్పీ మండల ఇన్చార్జి ఈదురు సైదులు మాదిగ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000 వికలంగులకు 4000 నుండి 6 వేలకు పెన్షన్లు పెంచుతామని మోసం చేసి ఈ రోజు ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పెన్షన్ పెంచకపోవడం సిగ్గుచేటు అన్నారు పద్మశ్రీ మందకృష్ణ మాదిగరి నాయకత్వంలో సుమారుగా రెండు నెలలు నుండి రాష్ట్రంలో పెన్షన్లపై పెద్ద యుద్ధం జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు ఇప్పటికైనా పెన్షన్ పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ధర్మారపు ఉమా స్వాతి జలగం ముత్తయ్య చిలక మల్లయ్య చిలక వెంకటయ్య షేర్ల వెంకటయ్య చిలక సిద్దు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జలగం శ్రీను మాదిగ రాంపాక ఐలయ్య మాదిగ చింతల ఐలయ్య మాదిగ మరియు చేయూత పెన్షన్ దారులు పాల్గొన్నారు

**దేశ ,రాష్ట్ర అభివృద్ధిలో తమ ప్రత్యేకతను చాటే**

**ఇంజనీర్లందరికి. ఇంజనీర్ల దినోత్సవ శుభాకాంక్షలు**

**ఎమ్మెల్యే మేఘారెడ్డి**



తొలి సమయం వనపర్తి సెప్టెంబర్ 15 మనం జీవించేందుకే సంపాదించాలి కానీ సంపాదించేందుకే జీవించకూడదు అని నినదించిన సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, మైసూర్ దివాన్ గా పనిచేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి పుట్టినరోజును ఇంజనీర్ల దినోత్సవం జరుపుకోవడం గర్వించదగ్గవిషయం.ఈసందర్భంగా ఇంజనీర్లు అందరికీ ఇంజనీర్లదినోత్సవశుభాకాంక్షలుభారతదేశంలో రాష్ట్రంలో అనేక నదులపై ఆనకట్టలు, వంతెనలు కట్టి నీటిపారుదల, త్రాగునీరు పథకాల ద్వారా జలవనరులసద్వినియోగానికి, మరియు అనేక కట్టడాల రూపకల్పనలో ముందుండే ఇంజనీర్లు అందరికీ శుభాకాంక్షలు

**జిల్లా ప్రభుత్వాసుపత్రిలో**

**ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాలు దోచుకుంటున్న కాంట్రాక్టర్**



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 15 జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాలు దోచుకుంటున్న కాంట్రాక్టర్, అతనికి తోడుగా పెద్ద ప్రజాప్రతినిధి అల్లుడు, ఒక మాజీ కౌన్సిలర్. అఖిలపక్ష ఐక్యవేదిక పలు సాక్షాధారాలతో ప్రజావాణిలో కలెక్టరుకు ఫిర్యాదులి. ఇది భారీ కుంభకోణం. గతంలో మెడికల్ కాలేజీ ఏర్పడ్డ నాటి నుండి ప్రభుత్వ ఆసుపత్రిలలో 148 మందిని తీసుకోవాల్సి ఉండగా కొద్ది ముంది తో పని చేయిస్తూ, పూర్తిస్థాయిలో జీతాలు దోచుకుంటున్న కాంట్రాక్టర్ మరియు అధికారులు. పై వారందరూ కుమ్మక్కై లక్షలకు లక్షలు దోచుకుంటున్నారని కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో ఇదే విషయంపై ఫిర్యాదు చేస్తే దర్యాప్తు పేరుతో లోపల లోపల దాన్ని అధికారులు కప్పిపెట్టారు. అడిగిన మమ్మల్ని ఆధారాలు చూపమని చెప్పారు. ఇప్పుడు పూర్తి ఆధారాలతో ప్రజావాణిలో కలెక్టర్ గారి ముందుకు వచ్చాము. మెడికల్ కాలేజ్ యిన తర్వాత జిల్లా ఆసుపత్రులలో కాంట్రాక్టు సిబ్బంది 148 మంది గా నిర్ణయించారు. దీనికి కాంట్రాక్టర్ శ్రీకాంత్ రెడ్డి అనే అతను కంటిన్యూగా కాంట్రాక్టర్ గా ఉంటున్నాడు. వేరే వారిని రానీయకుండా ప్రభుత్వాలు మారినా అతన్నీ మాత్రం మార్చడం లేదు. అయితే 148 మంది పనిచేయకుండానే 148 మంది జీతాలు డ్రా చేస్తూ దోపిడీ చేస్తున్నారు. రోజువారి హాజరు పట్టికలను రెండుగా పెట్టుకుని అధికారికంగా ఒకటి, అనధికారికంగా ఒకటి పెడుతున్నారు. అధికారికంగా రోజూ 100 మంది హాజరు వేస్తూ పనిచేస్తున్నట్లు చూయిస్తున్నారు కానీ 70 నుండి 80 వరకు మాత్రమే పనిచేస్తున్నట్టు తెలిసింది దీనిలో 18 మంది పనిచేయకుండా వారిపైనే జీతాలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. కొందరు చనిపోయిన వారి పేరుపై ఇంకా జీతం డ్రా చేస్తున్నారు. కార్మికులను విధుల్లోకి తీసుకున్నప్పుడు కార్మికులతో ఇద్దరు నాయకులు కమిషన్లు కూడా తీసుకున్నట్లు తెలిసింది.ఇలా మొత్తంగా నెలకు 10 లక్షల నుండి 20 లక్షల వరకు మొత్తంగా అన్ని కలిపి మూడు సంవత్సరాలుగా కోట్లలో డబ్బులు కాజేస్తున్నారని మాకు అందిన సమాచారం ప్రకారం తెలిసింది. రోజు 24 గంటలు అందుబాటులో ఉండవలసిన %జ.నా.=మీా% రెడ్డి కుమారి గారు వారంలో రెండు రోజులు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని తెలిసింది. కాంట్రాక్టర్ సమయం ఈనెల మొదటి వారంలో అయిపోయినా కూడా కొనసాగిస్తున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం అతన్ని కొనసాగించడం అతనితో అధికారులు లక్షలు గా కమిషన్లు తీసుకున్నట్లుగా తెలుస్తుంది. కార్మికులకు పి.ఎఫ్ అమౌంట్ ఇవ్వవలసి ఉన్న కూడా ఇప్పటివరకు ఎవ్వరికీ ఇవ్వలేదు. వెంటనే దీనికి కారణమైన కాంట్రాక్టర్ను అదుపులోకి తీసుకుని మొత్తంగా వసూలు చేయాలని అలాగే దీనిలో భాగమున్న సూపర్డెంట్ మరియు మిగతా అధికారులను సస్పెండ్ చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. అలా కాని ఏడల లోకాయుక్త కు, హ్యూమన్ రైట్స్ కమిషన్ కు, ఢిల్లీలోని ఎస్సీ, మరియు బీసీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సాక్షాదారాలు కావాలంటే విలేకరుల సమావేశంలో అన్ని పూసగుచ్చినట్లు వివరిస్తామనీ తెలిపారుఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు గంధం నాగరాజు, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్ గౌనికాడి యాదయ్య బొడ్డుపల్లి సతీష్ నక్క సురేష్ యాదవ్, గంధం భరత్ కుమార్, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
మంగళవారం 16 సెప్టెంబర్ 2025

## మాస్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్కై జిమ్ కి పథకాల పంట



తొలి సమయం, మణుగూరుసెప్టెంబర్, 15. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని మణుగూరు మండలం బండారుగూడెం టిడిపి సెంటర్ లో స్కై జిమ్ మాస్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్లో జరిగిన బెంచ్ ప్రెస్ కాంపిటీషన్ కి మణుగూరు స్కై జిమ్ము నుండి 9 మంది హాజరు కావడం జరిగింది వారిలో ఐదుగురు గోల్డ్ మెడల్ రెండు వెండి పథకాలు ఒకటి మెటల్ మెడల్ సాధించడం జరిగింద ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మాస్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు దారులు పడుతూ జీవితాలు పాడు చేసుకుంటున్నారు డ్రగ్స్ కు బ్రాందీ విస్కీ సారాయికి బానిసలు అవుతూ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు వారికి ఎంకరేజ్ కనువింపుగా ఇలాంటి ప్రోగ్రామ్స్ చేస్తూ యువతకు సరైన మార్గాలు చూపిస్తూ ఇలాంటి ప్రోగ్రామ్స్ చేయాలని అలానే యువత ఫిట్నెస్ లేక యువత అనారోగ్యాల పాలవుతున్నారని చిన్న పిల్లలకే జబ్బులు వస్తున్నాయి కానీ యువత ఫిట్నెస్ మీద దృష్టి సాధించట్లేదు అందుకని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట పాటు ఎక్సర్సైజు వాకింగ్ లాంటివి ప్రతిరోజు చేయాలని వారు అన్నారు గోల్డ్ మెడల్ సాధించిన వారిలో మాస్టర్ రవీందర్ రెడ్డి కి ఫస్ట్ ప్రైజ్ మరియు నాగరాజు రాజు మరో ఇద్దరు ఫస్ట్ ప్రైజ్ సాధించడం జరిగింది. అలాగే మాస్టర్ కేటగిరిలో వెండి పథకం సాధించిన వారిలో పొదిల సుబ్బారావు నిహాల్ మూడో కేటగిరీలో సాబీర్ షేక్ ప్రైజ్ సాధించటం జరిగింది ఈ కార్యక్రమంలో గంగయ్య దుర్గేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఫీజు రీఎంబర్మెంట్స్ వెంటనే విడుదల చేయాలి


## విద్యార్థులు, తల్లిదండ్రుల ఆవేదన.




తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 15.గత మూడు- నాలుగు సంవత్సరాల (2021- 22 %శీ% 2025-26) కాలంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల ఆవేదన, మా భవిష్యత్ చదువు తో ఆధారపడి ఉంది అని , ఆస్తి లేని మా లాంటి పేద రైతు పిల్లలు, మధ్యతరగతి , బడుగు బలహీన వర్గాల పిల్లలు (ఎస్సీ, ఎస్టి, బి సి, ఎం డబ్ల్యు, ఓ బి సి) చదువు దారిచూపిస్తుంది అని తెలియచేయడం జరిగింది. ఎన్నో వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం విద్య కోసం ఎందుకు ఖర్చు చేయడం లేదు. ప్రభుత్వం లో చదువుతున్న పిల్లలకు ప్రభుత్వం 80,000 నుండి 1,40,000 ఖర్చు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ప్రైవేట్ కళాశాల లో 10 వేల నుండి 20వేలకు నాణ్యమైన విద్య అందిస్తున్నాము . విద్యార్థుల కు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ ఇస్తామని చెప్పి గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసం. ప్రభుత్వ ఉద్యోగులకు లక్ష ల జీతాలు నెల, నెల చెల్లిస్తుంది, ప్రైవేట్ కళాశాల లో చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ రాక, విద్యార్థుల నుండి తీసుకోకపోవడం వల్ల ఆర్థికంగా పూర్తిగా నష్ట పోవడం జరిగింది. ఒక్కక్క కళాశాల 50లక్షల నుండి 2కోట్లు అప్పుల్లో ఉన్నారు.

### దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

### కార్యక్రమంలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్.



తొలి సమయం, చింతకానిసెప్టెంబర్, 15. చింతకాని మండలం, బస్వాపురం గ్రామంలో ఆవుల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారంనాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న మాతృమూర్తి మరణించడం వారి కుటుంబానికి, తీరని లోటు అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. మేమున్నామంటూ భరోసా కల్పించారు . అక్కడికి చేరుకున్న కొంతమంది యాదవులు సమస్యలపై ప్రస్తావించగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఖజానా తీరని లోటు బడ్జెట్లో ఉందని, ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కారం జరుపుకుంటూ చేస్తుందని, ఇటీవల కురుమ యాదవుల సమస్యలపై హైదరాబాదులో మంత్రులను ముఖ్యమంత్రిని కలిసి ప్రస్తావించడం జరిగిందని, అంతేకాకుండా మన తాతల తండ్రుల కాలం నాటి గొర్రెల పెంపకం వృత్తి తో పాటు నేడు చదువుకు ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తు అంతా చదువుకున్న వారిదేనని, చదువు లేకపోవడం వలన మనం వెనకబడిపోతున్నామని, రాజకీయంగా కూడా ముందుకు పోలేకపోతున్నామని, దీనివల్ల ఐక్యంగా ఉండలేకపోతున్నామని తెలిపారు. బీసీ కులాలలో మన కులం అధికంగా ఉన్నప్పటికీ, ఐకమత్యంగా లేకపోవడం వలన, మనలను విభజించి పాలిస్తున్నారని, రాజకీయపరంగా మనకు రావాల్సిన హక్కులను రానీయకుండా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటరామయ్య రాసాల మోహన్ రావు, లిక్కి కృష్ణారావు జక్కుల నాగేశ్వరరావు మేకల నాగేశ్వరరావు, దుర్గం శ్రీను ఆవుల నరసింహారావు సోమ సత్యనారాయణ , దుర్గం తిరుమల రావు, ఆవుల కొరివీరయ్య, కొండయ్య ముత్తే బోయిన రామ్మూర్తి నగేష్, పరుశురాం పొదిల భూపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొలి సమయం పాలకుర్తి సెప్టెంబర్ 15ప్రజల ఆరోగ్యం కాపాడటం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పాలకుర్తి శాసనసభ్యురాలు శ యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11,93,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం సహాయనిధి ఒక వరప్రసాదం. ఇప్పటి వరకు వందలాది కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయి. ప్రతి అర్హుడికి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను అని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ %-% ఈ ఆర్థిక సహాయం వల్ల మా కుటుంబానికి పెద్ద ఊరట లభించింది. చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించినందుకు ఎమ్మెల్యే కి, ప్రభుత్వానికి ధన్యవాదాలు అని అన్నారు..కార్యక్రమంలో బ్లాక్ మండల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రక్త దానం కేవలం దానం మాత్రమే కాదు - ప్రాణాలను రక్షించే గొప్ప సేవ

### ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ ద్వారా 100 మందికి రక్త సహాయం




తొలిసమయం కొత్తగూడెం, సెప్టెంబర్ 15 : ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సేవా కార్యక్రమాల్లో ముందుండే ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ అధ్వర్యంలో ఇప్పటి వరకు 100 మందికి పైగా రక్తదానం ద్వారా సహాయం అందించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు రక్తం అందించి అనేక ప్రాణాలను రక్షించిన ఈ సంస్థ, సమాజంలో మానవత్వాన్ని చాటిస్తోంది. సంస్థ సభ్యులు స్వయంగా రక్తదానం చేయడమే కాకుండా, డోనర్లను సమకూర్చడం, హాస్పిటల్లతో సంప్రదింపులు జరిపించడం వంటి బాధ్యతలు సైతం చేపడుతున్నారు. రాబోయే రోజుల్లో మరింత మందికి సహాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఈ సంస్థకు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ అధ్యక్షులు అస్మద్ మాట్లాడుతూ రక్త దానం కేవలం దానం మాత్రమే కాదని ప్రాణాలను రక్షించే గొప్ప సేవ అని ,ఒక్క రక్త దానం అనేక రోగులకు ప్రాణ దాతగా మారుతుందని, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, గర్భధారణ సమయంలో మాతృమృత్యు నివారణకు ఎంతో అవసరమని, అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఇది సేవా భావనను పెంపొందిస్తుందని, అన్నారు. ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో, కానీ శస్త్ర చికిత్స సమయాల్లో రక్తం అవసరమైన వారు, ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ 9010144557 కు గానీ ఆర్గనైజేషన్ సభ్యులు నదిమ్, అఫ్రోజ్, శివ రామ కృష్ణ, రజాక్, ఖదీర్, సాజిత్, ఆసిఫ్, లక్కీ, హర్ష, సోహైల్ ను సంప్రదించాలని కోరారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో ఇల్లందు ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా




తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్. 15.ఇల్లందు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి టీచర్లు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక జె కె కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందికిని వినతి పత్రం సమర్పించారు అనంతరం ప్రాజెక్టు అధ్యక్షులు కల్లేపల్లి మరియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ పి ఎం శ్రీ, ఫ్రీ ప్రైమరీ లను అంగన్వాడి సెంటర్ ద్వారానే నిర్వహించాలని ఎఫ్ఆర్ఎస్ ను రద్దు చేయాలని మిగిలిన యాప్లు ఒకే యాప్ లో ఉంచాలని అంగన్వాడీ టీచర్లకు 5 జి సెల్ ఫోన్లు దానికి సరిపడా నెట్ ను అందించాలని అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ 18 వేల వేతనం చెల్లించాలని, అధికారుల సర్వేల ఒత్తిడి తగ్గించాలని, నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని పై అధికారుల వేధింపులు ఆపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి అరెం అరుణ సంయుక్త కార్యదర్శి బీ దేవేంద్ర, ఫాతిమా , చింతా రాంబాయి, కుమారి, దీప్తి, పద్మ, పార్వతి, సుభద్ర, ఆలేటి సంధ్యా, దయావతి రమకుమారి, అలివేలు మంగ, కే అరుణ, నక్క సుశీల, ఏ వసంత, దేవమణి, తాటి వరలక్ష్మి, జి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడ, కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ విశేషకృషి

### సింగరేణిలో అవినీతికి కల్వకుంట్ల కుటుంబమే కారణం

### బొగ్గుగనుల వేలంలో సింగరేణి పాల్గొనకుండా చేసి బ్లాకులు బినామీలకు వెళ్ళేలా చేయడంలో పరోక్షంగా కవితే కారణం

### కార్మిక సమస్యలను గాలికొదిలేసిన ఏఐటీయూసీ

### మా యూనియన్ నాయకుని జోలికొస్తే ఖబడ్దార్

### ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జేవీ



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 15.సింగరేణి సంస్థలో అవినీతిపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా రథసారథి జే.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విషయమై ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..ఆనాడు పదేళ్లు టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ఉన్న కవిత సింగరేణిని వంచించి జలగలా కార్మికుల రక్తం పీల్చారని దానిఫలితంగా మీ కోల్ బెల్ట్ ఎమ్మెల్యే, ఎంపీలను చిత్తుగా ఓడించి గుర్తింపుసంఘం ఎన్నికల్లో మీ యూనియన్ కు కనీసం పోటీ చేయనిస్థితికి తీసుకువచ్చిన విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఇది మీ యూనియన్ నేతల అవినీతికి తార్కాణం అని పేర్కొన్నారు. ఆనాడు పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్న మీరు కేంద్రం తెచ్చిన ఎంఎండీఆర్ చట్టానికి కుట్రపూరితంగా మద్దతు తెలిపిన వ్యక్తి కల్వకుంట్ల కవిత కాదా అని బొగ్గుగనుల వేలంలో సింగరేణి పాల్గొనకుండా చేసి మీ పార్టీ బినామీలకు బ్లాకులు వెళ్ళడంలో పరోక్షంగా వ్యవహరించింది ఆనాడు పదేళ్లు అధికారంలో ఉండి మీ యూనియన్ గౌరవాధ్యక్షురాలిగా ఉన్న కవితే సూత్రధారి అని ఆరోపించారు. కవిత, బీఆర్ఎస్ చేసిన ఈ చర్యతో సింగరేణి సంస్థకు దాదాపు అరవైవేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఇది తమరి వైఫల్యం కాదా అని వారు ప్రశ్నల వర్షం కురిపించారు. అసలు పదేళ్ళు గుర్తింపుసంఘంగా అధికారంలో ఉండి కార్మికులకు తమరేం చేశారో బాహాటంగా చెప్పాలని అదేవిధంగా శ్రీరాంపూర్ సభలో మీ తండ్రి కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని ఇలా చెప్పుకుంటూపోతే కార్మిక వ్యతిరేక చర్యలు అనేకం చేశారని అటువంటి మీరు సింగరేణి సంస్థపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కానీ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వచ్చాకనే గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డుస్థాయి లాభాలు, ఉత్పత్తి, రవాణా జరిగిందని కార్మికనేత జే.వెంకటేశ్వర్లు తెలిపారు. మీ ప్రభుత్వం చేయలేనిది కేవలం మాప్రభుత్వం ఏర్పడ్డ నలభై రోజుల్లోనే చేసిందని తెలిపారు. అదేవిధంగా గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ కార్మిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని డిపెండెంట్ ఉద్యోగాలు తదితర పనుల్లో వసూల్ల పర్వానికి తెరలేపిందని ఆరోపించారు. ఏఐటీయూసీ గెలిచాక 8నెలల వరకు కూడా పత్రం తీసుకోకుండా కార్మిక సమస్యలను గాలికొదిలేసి ఇప్పుడు కూడా ఏమీచేయలేక చేతులెత్తేసిందన్నారు. అసలు అనైతికంగా బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ తో పొత్తు పెట్టుకొని గెలిచిన గెలుపు ఓ గెలుపెనా అని ఎద్దేవా చేశారు. కమ్యూనిస్టుల ముసుగులో కోట్లకు పడగలెత్తిన చరిత్ర ఏఐటీయూసీదని కార్మిక సమస్యలపై అలుపెరగని పోరాటం కొనసాగిస్తున్న చరిత్ర జనక్ ప్రసాద్ నేతృత్వంలోనీ ఐఎన్టీయూసీ యూనియన్ దని కార్మికనేత పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాల కొరకు ఎవరితో పడితేవారితో అంటకాగి సిద్ధాంతాలను పక్కనపెట్టి మీ యూనియన్ నాయకులు కార్మిక సమస్యలు లేని సింగరేణి సంస్థ ధ్యేయంగా పోరాడుతున్న మా నాయకులు సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్ లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తమ కార్యకర్తలు, కార్మికులు తాటతీస్తారని వ్యాఖ్యానించారు. సింగరేణి సకల జనుల సమ్మెలో ఐఎన్టీయూసీ కీలకపాత్ర పోషించిందని జనక్ ప్రసాద్ కృషితో వేజ్ బోర్డు సాధ్యమందని గుర్తుచేశారు. ఇలా చెప్పుకుంటూపోతే సింగరేణి సంస్థలో అనేక సమస్యలపై పోరాడి కార్మికులకు తమ యూనియన్ మేలు చేకూర్చిందనీ వివరించారు. కార్మిక సమస్యలను పట్టించుకోకపోగా ప్రాతినిధ్య సంఘంగా కార్మికుల పక్షాన నిలబడ్డ తమపై లేనిపోని అక్కసు గక్కుతూ పసలేని విమర్శలు చేస్తోందని ఇటువంటి విమర్శలు కార్మికులు పట్టించుకునే స్థితిలో లేరని కార్మికులు తమపక్షానే ఉన్నారని ఐఎన్టీయూసీపై బురదజల్లే ప్రయత్నాలు మాని ఇకనైనా కార్మిక సమస్యలపై దృష్టి సారించాలని కార్మికనేత జేవీ హితవు పలికారు. కార్మిక డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్లకు పెంచడం, కార్మికులకు 1కోటి రూపాయల ప్రమాదబీమా, బీసీ లైజనింగ్ అధికారుల నియామకం, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల ఒప్పందం, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్, త్వరలో హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, సోలార్, అంతేకాకుండా కాంట్రాక్టు కార్మికులకు 40లక్షల రూపాయల ప్రమాదభీమా, సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఐదువేల బోనస్ అందజేసి ప్రభుత్వ అనుబంధ తమ ఐఎన్టీయూసీ కార్మిక పక్షపాతిగా కార్మికుల గుండెల్లో నిలిచిందని జేవీ స్పష్టం చేశారు. ఎవరెన్ని విమర్శలు చేసినా కార్మికులు పట్టించుకునే స్థితిలో లేరని ఐఎన్టీయూసీ వైపే కార్మికలోకం ఉందని, సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వ అనుబంధ తమ ఐఎన్టీయూసీ యూనియన్ అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడుతుందని సింగరేణి సంస్థను కాపాడుకోవడంలో ముందంజలో ఉంటుందని ఇంకోసారి స్వార్థ ప్రయోజనాల కొరకు సింగరేణిసంస్థను, తమ యూనియన్ పై బద్నాం చేసేలా అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని తగినమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఖబడ్దార్ అంటూ కార్మికనేత జే.వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు వెంటనే తొలగించాలి-వనమా రాఘవ.




తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్, 15.క్షేత్రస్థాయిలో యూరియా పై రైతుల అభిప్రాయాలను నిక్కచ్చిగా తెలియజేసినందుకు జర్నలిస్టులు పైఅక్రమ కేసులు పెట్టినారు, జర్నలిస్టులపై కేసులు తీసివేయని ఎడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు దిగుతాం,కాంగ్రెస్ ప్రభుత్వం జరరిస్టులపై అక్రమ కేసులను పెట్టినందుకు నిరసనగా జిల్లా జర్నలిస్టుల యూనియన్ చేస్తున్న కలెక్టరేట్ ముట్టడికి మద్దతు తెలిపిన వనమా రాఘవ,టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్టాఫర్ సాంబశివరావు మరియు నాగరాజుల పై అక్రమ కేసులు వెంటనే తొలగించాలి.ఈ యొక్క కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్ గారు మరియు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిష్ నాయుడు, దాసరి నాగేశ్వరరావు, సమ్మయ్య గౌడ్, వీరన్న, నవభారత్ ఆనంద్, అక్బర్ గాంధీ, ఆర్కె, తెలంగాణ సురేష్, బట్టు మంజుల, పత్తిపాటి శీను, ఆర్ వి రమణ, దాబా శంకర్, రాంబాబు, నరకట్ల రాజశేఖర్, బిఆర్ఎస్వి టౌన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జగ్గు తండా సేవియా, బొమ్మిడి రమాకాంత్, అచ్చ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక తొలి సమయం



## ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే పోరాటం-సిపిఐ




తొలి సమయం, వనపర్తిసెప్టెంబర్, 15.ప్రజా సమస్యలను పారదర్శకంగా పరిష్కరించకపోతే పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు అన్నారు. సోమవారం వనపర్తి ఆఫీసులో పృథ్వీనాదం అధ్యక్షతన వనపర్తి పట్టణ కౌన్సిల్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఎంపికలో లోపాలు ఉన్నాయని, అర్హులైన పేదలకు అందటం లేదన్నారు. జిల్లాలో రైతులకు యూరియా ఎరువులు అందక గోస పడుతున్నారనితగినంత యూరియా అందించాలన్నారు. యూరియా సరఫరా లో వైఫల్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెట్టుకొని బాధ్యతలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రైతులు క్యూలో గంటల తరబడి నిలబడి ఆకలి దప్పులకు అల్లాడుతున్నారని అయినా ప్రభుత్వం చెల్లించటం లేదన్నారు. కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన యూరియా కోట మొత్తాన్ని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 17 న తెలంగాణ సాయుధ రత్తంగా పోరాట వారోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, పట్టణ మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

### ఫెన్షన్ లు పెంచుకుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి,,,




తొలి సమయం నర్సింహులపేట సెప్టెంబర్ 15 : ఈరోజు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో చేయూత ఫెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయ ముట్టడి %వీ¤ూా% నర్సింహులపేట మండల అధ్యక్షులు మందుల పరిశురాములు మాదిగ అధ్యక్షతన జరిగింది,

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా %ఎ¤ూా% జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల నారాయణ, మరియు జిల్లా సెక్రెటరీ కొమిరె ఉపేందర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000,వికలాంగులకు 4000 నుండి 6000 లకు ఫెన్షన్ లు పెంచుతామని మోసం చేసి ఈరోజు ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు పెన్షన్ పెంచకపోవడం సిగ్గు చేటు అన్నారు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో సుమారుగా 2 నెలల నుండి రాష్ట్రంలో ఫెన్షన్ ల పై పెద్ద యుద్ధం జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు, ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్ దారులు నర్సింహులపేట టౌన్ %వీ¤ూా% అధ్యక్షులు దూరు పరిశురాం మరియు ఏర్పుల చద్రయ్య జెల్లీ బిక్షం తదితరులు పాల్గొన్నారు,

## రైల్వే రిజర్వేషన్‌కు ఆధార్ లింక్



రైల్వే టికెట్ బుకింగ్ వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు, మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 1 నుంచి జనరల్ రిజర్వేషన్ టికెట్‌ల బుకింగ్‌కు కూడా ఆధార్‌ను తప్పనిసరి చేయబోతోంది. ఈ నిబంధన బుకింగ్ ప్రక్రియ మొత్తానికి కాకుండా, టికెట్లు అందుబాటులోకి వచ్చిన మొదటి 15 నిమిషాల వరకు మాత్రమే వర్తిస్తుంది. ప్రస్తుతం తత్కాల్ టికెట్‌లు బుక్ చేసుకోవాలంటే ఐఆర్‌సీటీసీ ఖాతాకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా ఉంది. ఇప్పుడు ఈ విధానాన్ని జనరల్ కోటా టికెట్లకు కూడా వర్తింపచేస్తున్నారు. ఒక ప్రయాణికుడు నవంబర్ 15న ప్రయాణించేందుకు టికెట్ బుక్ చేసుకోవాలనుకుంటే,

నిబంధనల ప్రకారం 60 రోజుల ముందుగా, అంటే సెప్టెంబర్ 16న అర్ధరాత్రి 12. 20 గంటలకు బుకింగ్స్ ఓపెన్ అవుతాయి. కొత్త నిబంధన ప్రకారం, 12. 20 నుంచి 12. 35 గంటల మధ్య, అంటే మొదటి 15 నిమిషాల పాటు కేవలం ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న ఐఆర్‌సీటీసీ యూజర్లు మాత్రమే టికెట్లు బుక్ చేసుకోగలరు. ఆధార్ లింక్ లేని ఖాతాదారులకు ఆ సమయంలో బుకింగ్ చేసుకునే అవకాశం ఉండదు. ఈ కీలకమైన సమయంలోనే టికెట్లకు అత్యధిక డిమాండ్ ఉంటుంది కాబట్టి, నిజమైన ప్రయాణికులకు న్యాయం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. దీపావళి, హోలీ, ఛాఠ్ పూజ వంటి ప్రధాన పండగల సమయంలో, పెళ్లిళ్ల సీజన్‌లో రైలు టికెట్లకు పోటీ తీవ్రంగా ఉంటుంది. బుకింగ్స్ ప్రారంభమైన కొద్ది క్షణాల్లోనే టికెట్లు అయిపోతాయి. ఈ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు, ఏజెంట్లు మోసపూరిత పద్ధతుల్లో టికెట్లను బ్లాక్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కొత్త ఆధార్ ఆధారిత నిబంధనతో ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని రైల్వే బోర్డు భావిస్తోంది. దీనివల్ల సాధారణ, నిజమైన ప్రయాణికులకు టికెట్లు దొరికే అవకాశాలు మెరుగుపడతాయి. ఇప్పటికే గత జూలై నుంచి తత్కాల్ బుకింగ్‌కు ఈ విధానం అమలవుతోంది. ఈ నేపథ్యంలో, ఇప్పుడు జనరల్ కోటాకు కూడా దీనిని వర్తింపచేస్తున్నారు.

ఈ మార్పుల నేపథ్యంలో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలంటే, అక్టోబర్ 1లోగా తమ ఐఆర్‌సీటీసీ యూజర్ ఐడీకి ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని రైల్వే శాఖ సూచిస్తోంది. సాధారణంగా రైలు టికెట్ల జనరల్ రిజర్వేషన్ విండో ప్రతిరోజూ అర్ధరాత్రి 12. 20 గంటల నుంచి రాత్రి 11. 45 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. కొత్త రూల్స్ కేవలం మొదటి 15 నిమిషాలకు మాత్రమే వర్తిస్తుంది. ఈ మార్పు ద్వారా దేశంలోని కోట్లాది మంది ప్రయాణికులకు మరింత సురక్షితమైన, న్యాయమైన టికెటింగ్ ప్రక్రియను అందించడమే తమ లక్ష్యమని రైల్వే అధికారులు చెబుతున్నారు.

## నేడు భారత్ అమెరికా వాణిజ్య చర్చలు


న్యూఢిల్లీ : రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంగా భారత్ ఎగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాల భారం విధించడం తో ఇరు దేశాల సంబంధాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో తలెత్తిన అనిశ్చితిని తొలగించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నా యి. ఇందులో భాగంగా సోమవారం రాత్రి అ మెరికా ప్రతినిధి, ట్రంప్ సహాయకుడు ,దక్షిణ మధ్య ఆసియాకు అసిస్టెంట్ యూఎస్ ట్రేడ్ ప్రతినిధి బ్రెన్డన్ లించ్ భారత్‌కు రానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. మంగళవారం రెండు దేశాల మధ్య తిరిగి చర్చలు జరుగుతాయని ప్రభుత్వ వాణిజ్య చర్చలుఅధికారులు తెలిపారు. గత మార్చి నుంచి ఉభయ దేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఇంతవరకు ఐదు దఫాలుగా చర్చలు జరగ్గా, ఆరో దఫా చర్చల కోసం అమెరికా బృందం ఆగస్టు 2529 మధ్య భారత్ రావలసి ఉన్నప్పటికీ అది రద్దయింది. ఇది ఆరో రౌండ్ చర్చలే కాదు, వాణిజ్యంపై కచ్చితంగా భవిష్యత్ చర్యలను నిర్ణయించే చర్చలని, అమెరికాతో ఒప్పందం కుదరడానికి ప్రయత్నిస్తామని భారత్ ప్రధాన ప్రతినిధి, వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వెల్లడించారు.

## 20 ఏళ్లు దాటిన వాహనాల రిజిస్ట్రేషన్ ఫీజు భారీగా పెంపు



కాలం చెల్లిన వాహనాలు (20 ఏళ్లు దాటిన) వాహనాల పునరుద్ధరణ కోసం రిజిస్ట్రేషన్ చేసుకునే ఛార్జీలను భారీగా పెంచుతూ కేంద్ర ఉపరితల రవాణా శాఖ నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం కింద నూతన నియమాలను జారీ చేసింది. 20 సంవత్సరాలు దాటిన వాహనాల రిజిస్ట్రేషన్ పునరుద్ధరణకు భారీగా ఫీజులు విధిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఇందులో దివ్యాంగుల వాహన రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో రూ. 100లు ఉండగా, ప్రస్తుతం అదే ఫీజును కొనసాగించింది. ఇక, త్రీ వీలర్లు, క్వాడ్రిసైకిళ్లకు గతంలో రూ. 3,500లు ఉండగా ఇప్పుడు ఆ ఫీజును రూ. 5వేలకు పెంచింది. దిగుమతి చేసుకున్న వాహనాలకు గరిష్టంగా రూ. 80వేల ఫీజుగా నిర్ణయించింది.%దివ్యాంగుల వాహనాలకు రూ.100లు, మోటార్ సైకిళ్లకు రూ.2,000లు, త్రీ వీలర్లు, క్వాడ్రిసైకిళ్లకు రూ.5,000లు, లైట్ మోటార్ వాహనాలకు రూ.10,000లు, దిగుమతి చేసిన రెండు, మూడు చక్రాల వాహనాలకు రూ.20,000లు, దిగుమతి చేసిన నాలుగు లేదా అంతకంటే ఎక్కువ చక్రాల వాహనాలకు రూ.80,000లు, మిగతా వాహనాలకు రూ.12,000ల ఫీజులను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

## మీ పిల్లలకు టీకాలు వేయిస్తున్నారా? అయితే ఈ విషయాలు తప్పకుండా గుర్తుంచుకోండి



పుట్టినప్పటి నుంచి బిడ్డకు ఎప్పటికప్పుడు ఎన్ని టీకాలు వేయాలో తల్లిదండ్రులకు తప్పనిసరిగా తెలిసే ఉంటుంది. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయడం చాలా అవసరం. పిల్లవాడు ఆరోగ్యంగా ఉండాలంటే పీడియాట్రిక్ వైద్యుడు సూచించిన టీకాలు వేయాలి. పిల్లలకు టీకాలు వేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అయితే పిల్లలకు టీకాలు వేయించే ముందు తల్లిదండ్రులు తప్పకుండా ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలి. అవేంటో తెలుసుకుందాం.

**రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది:**

ప్రస్తుత కాలంలో టీకాలు కూడా ఖరీదైనవి. ముఖ్యంగా, నొప్పిలేని టీకాలు అందుబాటులో ఉన్నాయి. అంటు వ్యాధులతో పోరాడే ప్రయత్నంలో, మానవ రోగనిరోధక శక్తిని సున్నితం చేయడం ద్వారా టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాక్సినేషన్ అనేది వ్యాధికారక లేదా వ్యాధికారక ప్రేరిత ప్రోటీన్‌లలో కొంత భాగాన్ని బహిర్గతం చేసిన తర్వాత మానవ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థ వ్యాధికారక కారకాలకు వ్యతిరేకంగా ప్రతిరోధకాలను, జ్ఞాపకశక్తి కణాలను ఉత్పత్తి చేస్తుంది. వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి సహాయపడుతుంది. పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారు. బాల్యంలో రోగనిరోధకత బలమైన రక్షణ ప్రతిస్పందన, సమర్థత, రక్షణ వ్యవధిని అందిస్తుంది.

**టీకాల విషయంలో వీటిని గుర్తుంచుకోండి:**

- మీ శిశువైద్యునితో రోగనిరోధకత షెడ్యూల్ గురించి తెలుసుకోని వాటి గురించి చర్చించండి
- మునుపటి టీకాల రికార్డును డాక్టరుకు చూపించండి.
- మునుపటి టీకా దుష్ప్రభావాల గురించి చెప్పండి
- పిల్లల గురించి ముందుగా ఉన్న ఏవైనా వైద్య పరిస్థితులను తెలియజేయండి
- టీకాలు వేయడానికి ముందు పిల్లవాడు ఆరోగ్యంగా ఉన్నాడా లేదా పరీక్షించండి.
- నొప్పిని తగ్గించడానికి ఇంజెక్షన్ సైట్‌పై గట్టిగా నొక్కండి.
- టీకా నుండి ఏవైనా దుష్ప్రభావాల కోసం చెక్ చేయండి.

**టీకా విషయంలో ఇలా చేయకూడదు:**

- టీకాలు వేయించే విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్హత ఉన్న వైద్యుడి దగ్గర మాత్రమే టీకాలు వేయించాలి.
- టీకా షెడ్యూల్‌ను మిస్ చేయవద్దు
- ఇంజెక్షన్ సైట్‌ను తీవ్రంగా రుద్దవద్దు
- టీకాకు ముందు డాక్టర్ సూచించని మందులు, యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దు.



## హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే.. వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..



ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు.. ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటో తెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్ట్‌లు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

**ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..**

ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101